జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
గురువారం | 27 | ఆగస్టు | 2026 ◆ పేజీలు : 7



## ఖమ్మం ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



6 లో...

# బెల్ట్ షాపుల్లో ఫుల్... వైన్ షాపుల్లో నిల్..!

- తిరుమలాయపాలెం మండలంలో సిండికేట్ మాయాజాలం..
- బెల్ట్ షాపులకు మద్యం సరఫరాపై ఎక్సైజ్ అధికారుల మౌనం..?.
- అక్రమ బెల్ట్ షాపులను అరికట్టాల్సిన అధికారులే మౌనం వహిస్తే..గ్రామాల్లో మద్యం విక్రయాలను నియంత్రించేది ఎవరు? అన్న ప్రశ్న ఇప్పుడు తిరుమలాయపాలెం మండల ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది.
- పట్టణంలో ఒక చట్టం మండలంలో మరో చట్టం



తిరుమలాయపాలెం మండలంలో అనధికారికంగా కొనసాగుతున్న బెల్ట్ షాపుల వ్యవహారం రోజురోజుకు తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. అధికారిక వైన్ షాపుల్లో కొన్ని బ్రాండ్ల మద్యం లేదని వినియోగదారులకు చెబుతుండగా, అదే బ్రాండ్లు గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో మాత్రం యథేచ్ఛగా లభిస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైన్ షాపుల్లో నిల్.. బెల్ట్ షాపుల్లో ఫుల్‌గా మద్యం ఎలా లభిస్తుందనే ప్రశ్నకు ఎక్సైజ్ అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.



● తిరుమలాయపాలెం, ప్రజాజ్యోతి

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

గణేష్ నిమజ్జనం సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి

వినాయక విగ్రహాల తరలింపు సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి

- నిమజ్జనం పాయింట్ల వద్ద గజ ఈతగాళ్లు, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచాలి
- కాల్వొడ్డు మున్నేరు,ప్రకాష్‌నగర్, తీర్థాల వద్ద గణేష్ నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ అన్నారు.ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా

మిగతా 2 లో...

- భారత దేశ ఔన్నత్యం విలువలు ప్రపంచానికి చాటేలా స్వామి నారాయణ గురుకుల పాఠశాల
- రఘునాథపాలెం మండలం జింకల తాండలో 13 ఎకరాల్లో గురుకుల పాఠశాల
- నిరుపేద విద్యార్థులకు 10 శాతం ఉచిత సీట్లు




6 లో..



# స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాల వద్ద ఆకేరు నది పరిసరాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనానికి అనువైన ప్రదేశం, నీటి మట్టం, రహదారి మార్గాలు, వాహనాల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పోలీసు అధికారులు,స్తంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు మున్నేరు,ప్రకాష్‌నగర్ వద్ద నీటి మట్టాన్ని, గణేష్ నిమజ్జనానికి ఉన్న అవకాశాలను పరిశీలించారు.భక్తుల మనోభావాలకు అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, నిమజ్జనం ప్రదేశాలను సమగ్రంగా పర్యవేక్షించి ప్రజలకు అనువుగా తుది నిర్ణయాలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.నిమజ్జనం పాయిం ట్ల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి. గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, తగినంత లైటింగ్,బ్యారికేడ్లు,తాగునీటి సరఫరా, మొబైల్ టాయిలెట్లు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనం సమయంలో ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని అన్నారు.నిమజ్జనం పాయింట్ల వద్ద గజ ఈతగాళ్లను, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని,అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన రక్షణ పరికరాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో నీటి లోతు, ప్రవాహ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని, ప్రధాన మార్గాల్లో పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ప్రజలు, ఉత్సవ కమిటీలు సహకరించి, ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ, సంయమనం పాటించాలని కలెక్టర్ కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్,ఇరిగేషన్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో పూర్తి స్థాయిలో సమన్వయంతో సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రామాంజనేయులు, ఇరిగేషన్ సీఈ వసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఏసిపి లు రమణమూర్తి, తిరుపతిరెడ్డి, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచందర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిసా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సేవా భావం పెంపొందించుకోవాలి

- కిండిల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు వి. అనూష



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని జమలాపురం బాలాజీ భవన్ వృద్ధాశ్రమ నందు కిండిల్ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మదర్ తెరిసా జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలాజీ భవన్ ఆశ్రమం లోని వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షురాలు వి. అనూష మాట్లాడుతూ మదర్ థెరిసా స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సేవా భావంతో సమాజంలోని అభాగ్యులను ఆదరించాలని ఆకాంక్షించారు ప్రతి ఒక్కరూ సేవా భావంతో ఎంతో కొంత సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కనకవల్లి సత్యనారాయణ ,జయమ్మ బాలాజీ భవన్ కన్వీనర్ కర్నాటి శ్రీనివాసరెడ్డి, దుపుకుంట్ల వెంకటేశ్వరరావు, సముద్రాల మోహన్ రావు, గంగాధర్ రెడ్డి, వీరభద్రరావు అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

- తిరుమలాయపాలెం మండలంలో సిండికేట్ మాయాజాలం..
- బెల్ట్ షాపులకు మద్యం సరఫరాపై ఎక్సైజ్ అధికారుల మౌనం..?.
- అక్రమ బెల్ట్ షాపులను అరికట్టాల్సిన అధికారులే మౌనం వహిస్తే..గ్రామాల్లో మద్యం విక్రయాలను నియంత్రించేది ఎవరు? అన్న ప్రశ్న ఇప్పుడు తిరుమలాయపాలెం మండల ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది.
- పట్టణంలో ఒక చట్టం మండలంలో మరో చట్టం



# బెల్ట్ షాపుల్లో ఫుల్... వైన్ షాపుల్లో నిల్..!

**తిరుమలాయపాలెం మండలంలో అనధికారికంగా కొనసాగుతున్న బెల్ట్ షాపుల వ్యవహారం రోజురోజుకు తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. అధికారిక వైన్ షాపుల్లో కొన్ని బ్రాండ్ల మద్యం లేదని వినియోగదారులకు చెబుతుండగా, అదే బ్రాండ్లు గ్రామాల్లోని బెల్ట్ షాపుల్లో మాత్రం యథేచ్ఛగా లభిస్తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైన్ షాపుల్లో నిల్.. బెల్ట్ షాపుల్లో ఫుల్‌గా మద్యం ఎలా లభిస్తుందనే ప్రశ్నకు ఎక్సైజ్ అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.**



**● తిరుమలాయపాలెం, ప్రజాజ్యోతి**

మండలంలోని పలు గ్రామాల్లో అనధికారికంగా కొనసాగుతున్న బెల్ట్ షాపులకు కొన్ని బ్రాండ్ల మద్యం సరఫరా అవుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారిక వైన్ షాపుల్లో స్టాక్ లేదని చెప్పే మద్యం బెల్ట్ షాపుల్లో మాత్రం అందుబాటులో ఉండటంతో మద్యం సరఫరా వెనుక సిండికేట్ వ్యవస్థ పనిచేస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వైన్ షాపుల యజమానులు సిండికేట్‌గా ఏర్పడి బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తూ అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నప్పటికీ, సంబంధిత ఎక్సైజ్ అధికారులు మాత్రం అసలు మూలాలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బెల్ట్ షాపులపై తనిఖీలు.. సరఫరాపై ఎందుకు నోరు మెదపరు?ఎక్సైజ్ అధికారులు అప్పుడప్పుడు బెల్ట్ షాపులను తనిఖీ చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, బెల్ట్ షాపులకు మద్యం ఎక్కడి నుంచి వస్తుందన్న విషయాన్ని ఎందుకు తేల్చడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. బెల్ట్ షాపులో మద్యం పట్టుకోవడం కంటే, ఆ మద్యం సరఫరా చేస్తున్న వ్యక్తులు, వైన్ షాపుల నుంచి అక్రమంగా తరలిస్తున్నారా అనే అంశంపై దర్యాప్తు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అంటున్నారు.

బెల్ట్ షాపులకు అనధికారికంగా మద్యం సరఫరా జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నా, కేవలం మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు



వినిపిస్తున్నాయి. దీంతో ఎక్సైజ్ శాఖ అధికారుల పనితీరుపై ప్రజల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు
గ్రామాల్లో బెల్ట్ షాపులు బహిరంగంగానే కొనసాగుతున్నాయని స్థానికులు చెబుతున్నా,వాటిపై పూర్తి స్థాయి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే మూలాలను గుర్తించకుండా కేవలం షాపులను తనిఖీ చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదని అంటున్నారు.

### » పట్టణంలో ఒక చట్టం మండలంలో మరో చట్టం

ఖమ్మం నగరంలో అనుమతులు లేని బెల్ట్ షాపులపై చర్యలు తీసుకుంటున్న అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారో చెప్పాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చట్టం అందరికీ ఒకేలా ఉండాలే తప్ప, పట్టణాల్లో ఒక విధంగా, గ్రామాల్లో మరో విధంగా వ్యవహరించడం సరి కాదని అంటున్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని వైన్ షాపుల నిర్వాహకులు సిండికేట్‌గా ఏర్పడి బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారన్న ఆరోపణలపై ఎక్సైజ్ అధికారులు ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అసలు సిండికేట్ ఉందా? ఉంటే దాని వెనుక ఎవరున్నారు? బెల్ట్ షాపులకు మద్యం ఎవరు సరఫరా చేస్తున్నారు? అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నాయా? అనే అంశాలపై అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. బెల్ట్ షాపుల్లో కొన్ని బ్రాండ్లు నిరంతరం అందుబాటులో ఉండటం, అదే సమయంలో వైన్ షాపుల్లో వాటికి కొరత ఏర్పడటం సాధారణ విషయం కాదని ప్రజలు అంటున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా స్థాయి ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక బృందాలతో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

### » ఎక్సైజ్ శాఖపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు కేవలం తనిఖీలకే పరిమితం కావడం వల్ల అనధికారిక మద్యం విక్రయాలు మరింత పెరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారులు నిజాయితీగా వ్యవహరిస్తే బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న మూలాలను గుర్తించడం పెద్ద కష్టమేమీ కాదని ప్రజలు అంటున్నారు.వైన్ షాపుల్లో నిల్.. బెల్ట్ షాపుల్లో ఫుల్‌గా మద్యం లభిస్తున్న పరిస్థితిపై ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని, తిరుమలాయపాలెం మండలంలోని మద్యం విక్రయాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న వారిని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వైన్ షాపుల నిర్వాహకులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అక్రమ బెల్ట్ షాపులను అరికట్టాల్సిన అధికారులే మౌనం వహిస్తే.. గ్రామాల్లో మద్యం విక్రయాలను నియంత్రించేది ఎవరు? అన్న ప్రశ్న ఇప్పుడు తిరుమలాయపాలెం మండల ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది.

# సర్...తప్పులు సరిదిద్దుతారు... పాలేరు లో 40,665 మందికి నోటీసులు

- 31 లోపు విచారణ కు హాజరు కావాల్సిందే.
- ప్రత్యేకాధికారుల నియామకం...





**నేలకొండపల్లి, ఆగస్టు 26 ప్రజా జ్యోతి:** పాత ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లాయా... చిన్న చిన్న వ్యత్యాసాలు న్నాయా...ఆందోళన చెందకండి... వాటిని సవరించేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. తప్పులను సవరించేందుకు వారికి నోటీసులు జారీ చేస్తున్నారు... పాలేరు నియోజకవర్గంలో దాదాపు 40,665 మందికి నోటీసులు జారీ చేశారు. ఆగస్టు 31 లోపు నోటీసులు అందుకున్న వారు ప్రత్యేకాధికారుల వద్ద విచారణ కు హజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు.పాలేరు నియోజకవర్గంలో వ్యత్యాసాలు (అనోమలిస్) ఉన్న ఓటర్లలో ఇంటి 'పేర్లు, అక్షర దోషాలు, చిన్న పాటి తప్పులు ఉంటే నోటీసులు ఇచ్చి బీఎల్వే అండర్టేకింగ్ తో ఆన్లైన్ లో సరిదిద్దే అవకాశం కల్పించారు. పెద్ద తప్పులు ఉంటే నోటీసులు జారీ చేసి విచారణ కు పిలుస్తారు. నోటీసులు అందించాలి.... ఫోటో యాఫ్ లో డౌన్లోడ్ చేయాలి... సర్ లో భాగంగా ఈ నెల 17 న ముసాయిదా జాబితా విడుదలైన విషయం విదితమే. ఎన్నికల సంఘం అదేశాలతో వారి సాఫ్ట్వేర్ లోనే ఓటర్లకు నోటీసులు జారీ అవుతున్నాయి. విచారణ తేదిని మాత్రం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిర్దేశిస్తూ ఈ నెల 31 న ఆయా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసిన విచారణ కు హజరు కావాలని నోటీస్ లో పేర్కొన్నారు. ఆ తేది ప్రకారం ఓటరు మండల తహశీల్దార్ (అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి) ఎదుట విచారణ కు హజరు కావాల్సి ఉంటుంది. ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం 12 ధృవీకరణ పత్రాలలో కనీసం రెండు పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. ఒరిజినల్స్ తమ వెంట తీసుకెళ్లాలి. సమర్పించిన పత్రాలు పరిశీలించి అన్ని సక్రమంగా ఉంటే వారికి అర్హత కల్పిస్తారు. ఓటరు,జాబితా లో చేరుస్తారు. తహశీల్దార్ స్థాయిలోనే నోటీసులు జనరేట్ చేసి పోలింగ్ బూత్ల వారీగా బీఎల్వోల ద్వారా ఓటరు కు నోటీసు ఇచ్చి రశీద్ తీసుకోవాలి. రసీదు ఇచ్చినప్పుడు ఫోటో దిగ తన మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. పోలింగ్ బూత్ల వారీగా నోటీసులు జనరేట్ చేసి బీఎల్ ్వలకు అప్పగించారు.

**» ప్రత్యేకాధికారుల నియామకం.....**


"పాలేరు నియోజకవర్గం లో కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల లోని మండల స్థాయి అధికారులకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు గా ప్రత్యేకా అధికారులు గా నియమించారు. ఎంపీడీవో, తహశీల్దార్, మండల పంచాయతీ అధికారి, మండల విద్యాశాఖాధికారు లను స్పెషల్ ఆఫీసర్లు గా నియమించారు. వీరు ఓటర్ల కు హియరింగ్ కు పిలిచిన తేదీన ఓటరు హాజరు కావాల్సి ఉంది. అధికారులు ఓటరు దగ్గర ఉన్న ఆధారాలను పరిశీలించి నిర్ధారణ చేస్తేనే ఓటర్ల జాబితాలో వారి పేర్లు చేరుస్తారు. వారు నిరాకరిస్తే జాబితాలో పేర్లు కష్టమే. పాలేరు నియోజకవర్గం లో 40,665 మందికి నోటీసులు జారీ చేస్తున్నారు. వాటిలో ఇప్పటికే 34,815 మంది కి నోటీసులు అందించారు. ఇంకా 5850 పెండింగ్ లో ఉన్నాయి. మొత్తం మీద పాలేరు లో సర్ నోటీసుల జాతర సందడి –నెలకొంది.

**» హియరింగ్ కు ఆధారాలతో హజరు కావాలి....పి.రాంప్రసాద్, తహశీల్దార్, నేలకొండపల్లి,**

గ్రామాలలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నోటీసులో జారీ చేసిన తేదీ, సమయం కు ఓటరు ఆధారాలతో హజరు కావాలి. అందుకు సంబంధించిన ఆధారాలు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకరావాలి. నోటీసులు అందరికి జారీ చేశాం. బీఎల్ ్వ లు స్వయంగా ఇంటికి వెళ్లి నోటీసులు అందించి ఫోటోలు దిగారు. హియరింగ్ కు తప్పకుండా' హజరు కావాల్సిందే.

# ఆ ప్లాటు సంగతి తేల్చేందుకు బహిరంగ విచారణకు సిద్ధం

- చొప్పకట్లపాలెం ఉప సర్పంచ్ పల్లా కొండల రావు, సిపిఎం నాయకుల సవాల్
- విలేఖరుల సమక్షంలో బహిరంగంగా నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్



**బోనకల్, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామ కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్లాటుని సర్పంచ్, ఉపసర్పంచ్ కలిపి అమ్ముకున్నారన్న కాంగ్రెస్ నాయకుల ఆరోపణలను ఉపసర్పంచ్ పల్లా కొండలరావు, సిపిఎం నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం చొప్పకట్లపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... తాము ఏ ప్లాటుని ఎవరితో కుమ్మక్కై అమ్ముకున్నామో దమ్ముంటే విలేఖరుల సమక్షంలో బహిరంగ విచారణ జరిపి తేల్చాలని డిమాండ్ చేశారు. సదరు ప్లాటు అసలు ప్రభుత్వానిదా? ప్రయివేటు వ్యక్తులదా? అన్నది కూడా తేల్చాలని కోరుతున్నామన్నారు. చొప్పకట్లపాలెం గ్రామంలో కాలనీ ఇండ్ల కోసం అప్పట్లో గ్రామానికి చెందిన ఏడునూతల బుచ్చిరామారావు వద్ద ప్రభుత్వం కొనుగోలు చేసింది. మొత్తం 13 ఎకరాలు 14 కుంటల పంటపొలాన్ని బుచ్చిరామారావు కలిగి ఉండగా 13 ఎకరాల ఒక్క కుంటకు ప్రభుత్వం డబ్బు చెల్లించింది. మిగిలిన 13 కుంటల భూమి బుచ్చిరామారావు పేరుతోనే ఉంది. ప్రస్తుతం ఆయన వారసుల ఆధీనంలో ఉంది. సదరు కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్న స్థలంలో బావి ఉండేది. అది పూడిపోయి ఏర్పడిన నాలుగు సెంట్ల భూమిని ఆయన మరణానంతరం భార్య ఏడునూతల హేమకు మారి ఏడాది క్రితం దరిశ నరేంద్ర అనే వ్యక్తికి అమ్మారు. ఈ ప్లాటు అమ్మకం జరపినపుడు కొత్త గ్రామ పంచాయతీ ఏర్పాటే కాలేదు. మరి పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శి లు ఎలా కుమ్మక్కవుతారు? ఎలా అమ్ముకుంటారో గ్రామ ప్రజలు అర్థం చేసుకోవాలి. ఏడునూతల బుచ్చిరామారావు కుటుంబం గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు పాఠశాలకు, గుడిగడ్డ వాగు రోడ్డుకు, పార్కుకు, నాగులవంచ, చిన్నమండవ గ్రామాలకు వెళ్లే దారులకు, పల్లె ప్రకృతి వనంకు వారి స్థలం దానం చేశారు. నిత్యం స్కూలు అభివృద్ధికి ఇతోధికంగా ఆర్థిక, హార్థిక సహాయం చేస్తున్నారు. అటువంటి కుటుంబం నాలుగు సెంట్ల కోసం, రెండు లక్షల రూపాయలకోసం కక్కుర్తి పడతారంటే నమ్మశక్యంగా లేదు. ఇదే ప్లాటును యడ్లపల్లి కోటయ్య వద్ద తాను కొనుగోలు చేసినట్లు తొమ్మిదో వార్డు సభ్యులు దారగాని నారాయణ ఆగష్టు 6 న ఎం.పి.డి.ఓ, తహశీల్దారు సమక్షంలో అఖిలపక్ష నాయకుల ముందు చెప్పారు. అంటే ఈ ప్లాటు యడ్లపల్లి కోటయ్యదని వారు వాదిస్తున్నారని అర్థం అవుతోంది. మరోవైపు ప్రభుత్వ ప్లాటు అంటున్నారు. ఇంకోవైపు అప్పటికి ఏర్పడని గ్రామపంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శి కుమ్మక్కై అమ్ముకున్నారంటున్నారు. ఇందులో కాంగ్రెస్ నాయకులు ఏ వాదనకు కట్టుబడి ఉంటారో ముందుగా తేల్చుకుని బహిరంగ విచారణకు రావాలని సవాల్ చేస్తున్నట్లు తెలిపారు. అసలు గ్రామ కంఠం పరిధిలో ఆక్రమితమైన ప్లాట్లన్నీ తేల్చాలని సిపిఎం గా మేము 5 నెలలుగా పోరాడుతుంటే ఎవరు ఎవరితో కుమ్మక్కై నిద్రపోతున్నారో ఆరోపణ చేసినవారే తేల్చాలి. మేము ఈ విషయంలో అధికారులతో పోరాడుతున్నామని, పత్రికా ముఖంగా ప్రకటిస్తూనే ఉన్నామని గుర్తుచేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు, సి.పి.ఎం శాఖా కార్యదర్శులు బండి శ్రీనివాసరావు, బోయనపల్లి పున్నయ్య, ఏడో వార్డు సభ్యులు కొండేటి అప్పారావు పాల్గొన్నారు.

# పాము కాటుకు గురై వ్యక్తి కి తీవ్ర అస్వస్థత

- సత్వర సేవలందించిన 108 సిబ్బంది



**సత్తుపల్లి ఆగస్టు26(ప్రజా జ్యోతి)** పెనుబల్లి మండలం పాత కారాయి గూడెం గ్రామం లోని,ఓ వ్యక్తికి పాము కాటు వేసి అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. 108 సిబ్బంది గొల్లమందల కృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన కొమ్ముగిరి రాములు తన స్వస్థలం లంకపల్లి కాగా, బంధువుల ఇంటికి కారాయిగూడెం వెళ్ళగా,అక్కడ పాము కాటు వేసినది. విషయం బంధువులకు తెలిపి, 108 సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే సిబ్బంది కృష్ణ,పైలట్ కట్టం మహేష్ సత్వర సేవలు అందిస్తూ,వైద్య సలహాలు తీసుకుంటూ, పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి చేర్చినారు. సకాలంలో వైద్య సేవల అందించి, హాస్పటల్లో చేర్పించడం పట్ల గ్రామస్తులు ప్రోగ్రాం మేనేజర్ జిల్లా షేక్ నజరుద్దీన్,మేనేజర్ ఆలేటి ప్రణయ్ కుమార్లు అభినందించారు. ప్రస్తుతం అతని పరిస్థితి సీరియస్ గానే ఉంది.

# పోటీ పరీక్షలకు లక్ష్యంతో చదవాలి ...విజయం సాధించాలి



**సత్తుపల్లి ఆగస్టు26(ప్రజా జ్యోతి)** పోటీ పరీక్షలకు సిద్దమవుతున్నవారు,సిలబస్ ను దృష్టిలో పెట్టుకుని లక్ష్యంతో చదవాలని ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రమోద్ సాయి అన్నారు.బుధవారం సత్తుపల్లి వాణీ విద్యాలయంలో వివిధ పోటీ పరీక్షలకు తయారవుతున్న అభ్యర్థులకు ప్రేరణ కలిగించేందుకై, అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ప్రమోద్ సాయి మాట్లాడుతూ సిలబస్ ను దృష్టిలో ఉంచుకుంటూ తక్కువ పుస్తకాలను,ఎక్కువ సార్లు అధ్యయనం చేయాలని సూచించారు. కష్టపడి ప్రణాళికా బద్ధంగా చదివితే ఎటువంటి లక్ష్యాన్నయినా సాధించవచ్చని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వాణీ విద్యాలయం ప్రిన్సిపాల్ భగవాన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు వంశీ,నిర్వాహకులు కొర్సా చిన్నారావు, బాలు, గుండె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి



**నేలకొండపల్లి, ఆగస్టు 26 ప్రజాజ్యోతి:** ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జీలను వెంటనే విడుదల చేసి, విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి ఎస్సీ కళాశాల బాలుర హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. హాస్టళ్లలో బెడ్లు, పరుపులు, కిటికీలకు జాలీలు, మరుగుదొడ్ల కొరత ఉందని, శిథిలావస్థలో ఉన్న భవనాలను మరమ్మతులు చేయాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సెప్టెంబర్ 10, 11 తేదీల్లో ఖమ్మం పట్టణంలో జరిగే ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా 27వ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉస్మాన్, మనోహర్, గోపీచంద్, నిశాంత్, చరణ్, సాయి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు



**రఘునాథపాలెం : ప్రజా జ్యోతి** రఘునాథపాలెం మండలం జింకలతండాలో స్వామినారాయణ గురుకుల పాఠశాల భూమిపూజ, శంకుస్థాపన ఈ కార్యక్రమంలో అనంతరం బుధవారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు బ్రహ్మ కుమారి సోదరీమణులు ప్రేమాభిమానాలతో రాఖీలు కట్టారు. రఘునాథపాలెంలో స్వామి నారాయణ గురుకులానికి శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన ఆయనను బ్రహ్మకుమారీలు కలిసి సోదరభావాన్ని చాటుకున్నారు. సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆత్మీయత, పరస్పర గౌరవం మరియు సోదరభావాన్ని పెంపొందించే రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి తుమ్మల

## నిరుపయోగంగా రాయన్నపేట ఎత్తిపోతల పథకం

- రూ.9 కోట్లతో నిర్మించిన పథకం మూడేళ్లుగా మూత..
- ట్రాన్స్‌ఫార్మర్ చోరీతో మరింత దుస్థితి
- సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్




**బోనకల్, ఆగస్టు 26 (ప్రజా జ్యోతి ):** రైతుల సాగునీటి అవసరాల కోసం రూ.9 కోట్ల నిధులతో నిర్మించిన రాయన్నపేట ఎత్తిపోతల పథకం గత మూడేళ్లుగా నిరుపయోగంగా మారిందని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ తెలిపారు. 2014లో మంజూరైన ఈ పథకం కొంతకాలం రైతులకు ఉపయోగపడినప్పటికీ ప్రస్తుతం పనిచేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌ను సుమారు ఐదు నెలల క్రితం దొంగలు ఎత్తుకెళ్లారని, దీంతో పథకం పునరుద్ధరణ మరింత ఆలస్యమవుతోందని తెలిపారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ఎత్తిపోతల పథకం ఇలా నిరుపయోగంగా మారడం బాధాకరమన్నారు. అధికారులు తక్షణమే స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మరమ్మతులు చేపట్టి ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని తూము రోషన్ కుమార్ డిమాండ్ చేశారు. పథకం అందుబాటులోకి వస్తే పరిసర ప్రాంతాల రైతులకు సాగునీటి సమస్యలు తొలగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు ఏలూరి పూర్ణచంద్రరావు, మరీదు వెంకటేశ్వరరావు, వల్లెబోయిన కొండలరావు తదితరులు పాల్గొన్నారు..

# "సే నో టు డ్రగ్స్" నినాదంతో BSFI అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం...




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువత, విద్యార్థులను చైతన్యపరిచి వారి ఉజ్వల భవిష్యత్తును కాపాడాలనే లక్ష్యంతో బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (BSFI) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో "సే నో టు డ్రగ్స్" అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా BSFI ప్రతినిధులు ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ గౌరవ శ్రీ సునీల్ దత్ గారిని కలిసి విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న నష్టాలను వివరించారు. అనంతరం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా రూపొందించిన అవగాహన పోస్టర్‌ను CP శ్రీ సునీల్ దత్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా BSFI రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ర ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం విద్యార్థుల ఆరోగ్యం, చదువు, కుటుంబ సంబంధాలు, వ్యక్తిత్వం మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్ల వివిధ కోచింగ్ సెంటర్స్ లో యువతీ యువకులకు విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. "డ్రగ్స్ కాదు... విద్య కావాలి; డ్రగ్స్ కాదు... మంచి భవిష్యత్తు కావాలి" అనే నినాదంతో విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి BSFI ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు మరియు క్యాంపస్ అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థి సంఘాలు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని BSFI విజ్ఞప్తి చేసింది. "డ్రగ్స్‌కు నో చెప్పండి – విద్యకు, ఆరోగ్యానికి, జీవితానికి అవును ఎస్ అని చెప్పండి" అని BSFI ఖమ్మం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో (BSFI) ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి రాజశేఖర్. జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల అజయ్. జిల్లా కార్యవర్గ సభ్యులు గద్దల నాగరాజు. జిల్లా మహిళా కన్వీనర్. మరికంటి స్పందన. కో కన్వీనర్ మడప ధనలక్ష్మి. జిల్లా కమిటీ సభ్యులు. G. గోపి. CH కిషోర్. కోలా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ దివాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కూరపాటి సురేష్ చమార్

- హర్షికేతన్ ఫౌండేషన్ ప్రారంభోత్సవానికి కలెక్టర్ కు ఆహ్వానం



**మధిర ప్రజాజ్యోతి** మధిర లో సేవా కార్యక్రమాలే లక్ష్యంగా నూతనంగా ఏర్పాటు కానున్న హర్షికేతన్ ఫౌండేషన్ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ దివాకర్ కి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కూరపాటి సురేష్ చమార్ బుధవారం కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, ఫౌండేషన్ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ద్వారా చేపట్టబోయే సేవా కార్యక్రమాలు, విద్య, వైద్య, సామాజిక సేవా లక్ష్యాలను కలెక్టర్ కి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హర్షికేతన్ ఫౌండేషన్ సేవా ఆలోచనను అభినందిస్తూ, ఇలాంటి సేవా సంస్థలు సమాజానికి ఎంతో అవసరమని, తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారని కూరపాటి సురేష్ చామారు తెలిపారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ "పేద విద్యార్థులకు చదువు, నిరుపేదలకు అండగా నిలవడం, సామాజిక చైతన్యమే లక్ష్యంగా హర్షికేతన్ ఫౌండేషన్ ను ప్రారంభిస్తున్నాం. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం మాకు గర్వకారణంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక..





**తిరుమలాయపాలెం,ప్రజా జ్యోతి, ఆగస్టు 26** మండలంలోని కాకరవాయి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఏఐవైఎఫ్ మండల సమావేశంలో నూతన మండల అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల కార్యక్రమంలో మండల అధ్యక్షుడిగా భూక్య వినయ్, మండల కార్యదర్శిగా భూక్య విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు ఏఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. యువత సమస్యల పరిష్కారానికి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు, విద్యార్థులు–యువజనుల హక్కుల సాధనకు కృషి చేస్తామని నూతన అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. మండలంలో ఏఐవైఎఫ్‌ను మరింత బలోపేతం చేసి ప్రజా, యువజన సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## ఉద్యోగోన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిటి ఆర్మ్‌డ్ రిజర్వుడ్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ.. ఏఆర్ఎస్సైగా ఉద్యోగోన్నతి పొందిన కె.ఆదినారాయణ, షేక్. ఖాసీం సాహెబ్, ఏ .రామస్వామి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఉద్యోగోన్నతి సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి, మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. పోలీస్ శాఖలో ఉద్యోగోన్నతి అనేది బాధ్యతను మరింత పెంచుతుందని పేర్కొంటూ, నూతన హోదాకు అనుగుణంగా క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## నేటి మహాధర్నాను జయప్రదం చేయండి

- టియస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం నేడు తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని టియస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కంచర్ల శ్రీనివాసరావు సంద్రు వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు అ రత్తమ్మ నీలం సైదారావు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎక్కువమంది తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. పిఆర్సీ ప్రకటించి, డిఎలు విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, సిపియస్ రద్దు చేయాలని, 2003 డియస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాలయాపన చేయకుండా ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని వారు కోరారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- **మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత**



**మధిర ప్రజా జ్యోతి** రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత తెలిపారు.మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు లో బుధవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్‌పర్సన్ సామినేని సుజాత ,స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సామినేని సుజా త మాట్లాడు తూ, తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.క్షేత్రస్థాయిలో ప్రతీ పథకం నేరుగా లబ్ధిదారునికి అందేలా చూస్తున్నామని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు వాటర్ ప్రూఫ్‌తో పాటు క్యూఆర్ కోడ్,అధునాతన భద్రతా ఫీచర్లతో ఉంటాయని.. దీనివల్ల రేషన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ కార్డులు అందిస్తామని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చా రు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే మహాలక్ష్మి,గృహజ్యోతి, చేయూత పింఛన్లు వంటి పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సామినేని రామనాథం, సూర్యదేవర కోటేశ్వర రావు, కోట డేవిడ్, టిడిపి నాయకులు చావా శివాజీ, వాసిరెడ్డి నాగేశ్వరరావు, చేకూరి లీలా ప్రసాద్, జిపిఓ రంజిత, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, ఆర్ పి చంటి, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, మహిళలు,గ్రామ పెద్దలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులుగా మల్లేష్ ఎన్నిక



**పాలేరు ఆర్.సీ ఆగస్టు26 ప్రజా జ్యోతి** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) జిల్లా ఉపాధ్యక్షులుగా కూసుమంచి మండల పరిధిలోని, గైగోళ్ళపల్లి గ్రామానికి చెందిన గుండెపంగు మల్లేష్ ఎన్నికయ్యారు. ఈనెల 23, 24వ తేదీలలో సత్తుపల్లి పట్టణంలోని లక్ష్మీప్రసన్న గార్డెన్స్ లో రెండు రోజులపాటు జరిగిన ఏఐటీసీ జిల్లా 17వ మహాసభలలో ఈ ఎన్నిక జరిగినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మల్లేష్ మాట్లాడుతూ ఏఐటియుసి ద్వారానే కార్మికులకు, కార్మికుల చట్టాలకు రక్షణ ఉంటుందని, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలనీ పోరాడింది ఏఐటీయూసీ మాత్రమే అని అన్నారు. రాబోయే రోజులలో కార్మికుల హక్కులు, వారి పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలు చేపడతామని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు జిల్లాలో ఏఐటియుసి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల పొట్ట గొట్టే సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన ఏఐటియుసి రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, సీపీఐ జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా సీపీఐ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ సంగబత్తుల వెంకటరెడ్డి స్ఫూర్తితో మల్లేష్ 2010లో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ద్వారా ప్రస్థానం మొదలుపెట్టి సంఘంలో మండల, డివిజన్, జిల్లా బాధ్యతలు నిర్వర్తించి, అప్పటి సీపీఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు సూచనల మేరకు పార్టీ సీపీఐ కూసుమంచి మండల కార్యదర్శిగా రెండు దఫాలుగా సేవలు అందించి, ప్రస్తుతం సీపీఐ జిల్లా సమితి సభ్యులుగా కొనసాగు తూ.. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనలో అనేక పోరాటాలు నిర్వహించారు. ఈ ఎన్నికతో మండలంలోని సీపీఐ, ప్రజా సంఘాల, కార్మిక సంఘాల నాయకులు మల్లేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## కార్పొరేట్లకు రాయితీలు సామాన్యుడిపై ధరల గుదిబండ



**సత్తుపల్లి ఆగస్టు25(ప్రజా జ్యోతి)** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద కార్పొరేట్ సంస్థలకు కోట్ల రూపాయల పన్ను రాయితీలు, ఉచిత భూములు, సబ్సిడీలు కల్పిస్తూ.. సామాన్య ప్రజలపై మాత్రం పెట్రోల్, డీజిల్ ,గ్యాస్, విద్యుత్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల రూపంలో మోయలేని భారాలను మోపడం దారుణమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు మోరంపూడి పాండురంగారావు విమర్శించారు.సీపీఐ(ఎం) సత్తుపల్లి పట్టణ కమిటీ సమావేశం సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి పోలిక పోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పాండురంగారావు మాట్లాడుతూ ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్రంగా విమర్శలు చేశారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకరించే ప్రమాదకర విధానాలను ప్రభుత్వాలు వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు నిరుద్యోగం, ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు అల్లాడుతుంటే.. మరోవైపు కార్పొరేట్ సంస్థలకు వేల కోట్ల రూపాయల రుణమాఫీలు చేయడం ప్రజావ్యతిరేక చర్య అని మండిపడ్డారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఒకప్పుడు సులభంగా చదువుకునే పరిస్థితి ఉండేదని, నేడు విద్యను కొనుక్కునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజులను వెంటనే నియంత్రించి, కార్పొరేట్ విద్యా దోపిడీ నుంచి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కాపాడాలని డిమాండ్ చేశారు. పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు నిత్యవసర ధరలు తగ్గించాలని కోరినారు.ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని పాండురంగారావు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, నాయకులు రావుల రాజబాబు, చావా రమేష్, మోరంపూడి వెంకట్రావు, చెరుకు రత్నకుమారి గుదే రాము, చప్పిడి భాస్కర్ చెరుకు శ్రీనివాస్, పుష్పవల్లి, వెంకటేశ్వరరావు,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## భూముల నిషేదిత జాబితా పేరుతో ప్రభుత్వం దోపిడి పై ప్రజలకు సమాధానం చెప్పాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో టిడిపి నేత కొండబాల కర్ణాకర్ మాట్లాడుతూ నిషేధిత భూముల జాబితా విషయమై సీఎం రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎన్ని భూములు నిషేధిత జాబితాలో పెట్టారు మేము ఎన్ని భూములు పెట్టాము అని మాట్లాడటాన్ని తెలుగుదేశంపార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు,22ఎ నిబంధన ఏమిటి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకముందు రాష్ట్రంలో భూముల జాబితా లేదా వ్యవస్త పుట్టిన దగ్గర నుండి భూముల జాబితా ఉంటుంది కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎవరికి వారు పోటీలు పడి కొత్తగా భూములను నిషేధిత జాబితాలో పెట్టడమేమిటిని ప్రశ్నించారు, కావాలని భూములను నిషేధిత జాబితాలో పెట్టి ఆ తర్వాత భూయజమానులను బెదిరించి డబ్బులు వసూలు చేయడానికేనని కాంగ్రెస్ బిఆర్ఎస్ పాలక ప్రతిపక్షాలు దన దాహంతో ఆడుతున్న ఈ నాటకాన్ని ఇప్పటికైనా కట్టిపెట్టాలని తెలుగుదేశంపార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు,ఈ మొత్తం వ్యవహారాన్ని ప్రజలు గమనిస్తున్నారని సామాన్య ప్రజల నుంచి ప్రభుత్వం దోపిడి పై బిజెపి పట్టించుకోవడం లేదు అంటే బిజెపి తో సహా మూడు పార్టీలు ప్రజల కోసం కాకుండా అధికారం కోసం మాత్రమే పనిచేస్తున్నాయని ఈ విషయాన్ని ప్రజాక్షేత్రంలో తెలుగుదేశంపార్టీ తరపున ఎండగడతామని అన్నారు, ఈ సమావేశంలో లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, మాజీ సొసైటీ చైర్మన్ గడిపూడి వెంకటేశ్వరావు, కర్నాటి అశ్వినీ కుమార్, నల్లమోతు సత్యనారాయణ, కామినేని శ్రీనివాసరావు పరిటాల నాగార్జున మల్లెంపాటి లహరిన్ తదితరులు.

## ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో గ్రామ సభలే కీలకం

- **బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర కీలకం**
- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా నేడు జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు నిర్వహించనున్నారని, ఈ గ్రామ సభలలో బూత్ లెవెల్ ఆఫీసర్లు ఓటర్ల ముసాయిదా జాబితాను చదివి వినిపిస్తారని, అదే విధంగా తొలగించిన ఏ ఎస్ డి డి (ఆచూకీ దొరకని, వలస వెళ్లిన, మృతి చెందిన,డూప్లికేట్) ఓటర్ల వివరాలను వెల్లడిస్తారని, ఇటీవల విడుదల చేసిన ముసాయిదా జాబితా ప్రకారం జిల్లాలో మొత్తం అనామలీస్ , నో మ్యాపింగ్ కింద గు1,76,135 మంది ఓటర్లకు, ఖమ్మం నియోజకవర్గం లోని 65,276,పాలేరు నియోజకవర్గం లోని 40,698, మధిర నియోజకవర్గం లోని 27,834,వైరానియోజకవర్గం లోని 22,101,సత్తుపల్లి నియోజకవర్గం లోని 20,226 మంది ఓటర్లకు ఎన్నికల సంఘం అధికారులు నోటీసులు ఇవ్వనున్నారని, ఈ కార్యక్రమం అంతా ప్రజల, బూత్ లెవెల్ ఏజెంట్ల సమక్షంలో ఎన్నికల సంఘం అధికారులు చదివి వినిపిస్తారని కాబట్టి ఎటువంటి పొరపొచ్చాలు జరిగినా బూత్ లెవెల్ ఏజెంట్లు ఈ గ్రామ సభలను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని తక్షణమే స్పందించాలని, బోగస్ ఓట్లు,తదితర అభ్యంతరాలు ఉంటే బూత్ లెవెల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లాలని , అదే విధంగా గ్రామ సభల్లో ఫారం -6,ఫారం -7, ఫారం-8 అందుబాటులో ఉంచుతారు కావున బూత్ లెవెల్ ఏజెంట్లు గ్రామంలోని ముఖ్య నాయకులతో కలిసి గ్రామ సభలో విధిగా పాల్గొనాలని,అదే విధంగా బూత్ లెవెల్ సూపర్ వైజర్ (మండల, పట్టణ అధ్యక్షులు) లు మీ పరిధిలోని అన్ని బూత్ లలోని గ్రామ సభలలో బూత్ లెవెల్ ఏజెంట్లతో కలిసి ప్రత్యక్షంగా పాల్గొనాలని తద్వారా అర్హత గల ప్రతి పౌరుని ఓటు ఓటర్ జాబితా లో ఉండేలా చేయాలని పత్రికా ముఖంగా కోరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.

## డ్రైనేజీ నిర్మాణంలో సమస్యలు పట్టించుకోరా

- **పంచాయతీ కార్యదర్శి తీరుపై ఆగ్రహం సల్వాది నరసింహారావు రాస్తారోకో**



**కల్లూరు, ఆగస్టు 26 : ప్రజా జ్యోతి** డ్రైనేజీ నిర్మాణంలో తలెత్తిన సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు పంచాయతీ కార్యదర్శి కి విన్నవించిన స్పందన లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ సల్వాది నరసింహారావు రాస్తారోకో చేపట్టారు. దీంతో కల్లూరు మండలం పరిధిలోని చిన్న కోరుకోండి రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్ స్తంభించింది. డ్రైనేజీ నిర్మాణ పనుల్లో సమస్యలు తలెత్తడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సమస్యను పరిష్కరించాలని అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లినా పట్టించుకోలేదని నరసింహారావు ఆరోపించారు ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రోడ్డుపైకి వచ్చి నిరసన చేపట్టాల్సి వచ్చిందని అన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించి డ్రైనేజీ నిర్మాణ సక్రమంగా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు సమాచారం అందుకున్న అధికారులు సంబంధిత సిబ్బంది అక్కడికి చేరుకునే పరిస్థితి నీకు సమర్పించారు రాస్తారోకోతో రహదారిపై వాహనాలను నిలిచిపోవడంతో ప్రయాణికులు కొంతసేపు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## సామాజిక, ఆర్థిక అసమానతుల పై ఉద్యమాలకు సిద్ధం కండి.

- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ కందకట్ల విజయ్.








**నేలకొండపల్లి, ఆగస్టు 26 ప్రజా జ్యోతి:** సామాజిక, ఆర్థిక అసమానతుల పై ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ కందకట్ల విజయ్ మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మండల నూతన కమిటి సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... అసమానతలు లేని సమాజం ను సమాజం ను నిర్మించేందుకు క్షేత్ర స్థాయి లో ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.. వచ్చే నెలలో 9 న వరంగల్ లో జరిగే జాతీయ మహాసభ ను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సంఘం మండల నూతన కమిటి ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు గా వడ్లమూడి హనుమంతరావు, అధికార ప్రతినిధి శ్రీనివాసరావు, ఉపాధ్యాక్షుడు గా. సూరేపల్లి సుందర్రావ్, గుండెపొంగు శ్రీకాంత్, తోళ్ల వీరస్వామి, ప్రధాన కార్యదర్శి గా జె.మహేష్, కోశాధికారి గా వడ్లమూడి కోటేశ్వరరావు, కార్యదర్శు లు గా చెరుకుపల్లి ప్రభాత్, ప్రవీణ్,సంధీప్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యంఎస్పీ మండల అధ్యక్షుడు గా సూరేపల్లి శ్రీను లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు చడ్లమూడి వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి రాజేష్, బాలస్వామి, పాండురంగ రావు, మోహన్రావు, పి.నాగులు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా గుండ్ల.అశోక్,ఉపాధ్యక్షుడిగా రావెళ్ళ వాసు, కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక



**రఘునాథపాలెం : ప్రజా జ్యోతి** అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) ఖమ్మం జిల్లా 25వ మహాసభలో ర ఘునాధ పాలెం మండలం నుండి నూతన జిల్లా సహాయ కార్యదర్శిగా గుండ్ల.అశోక్,ఉపాధ్యక్షుడిగా రావెళ్ళ.వాసు,కౌన్సిల్ సభ్యులుగా కంచం.గోపినాథ్,రేమల్లె.జైపాల్,బనోత్.పవన్, కురువెళ్ళ.శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వారికి మండలంలోని సీపీఐ,ఎఐవైఎఫ్ నాయకులు,పలు పార్టీల నాయకులు,ప్రముఖులు,జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా సహాయ కార్యదర్శిగా గుండ్ల.అశోక్,ఉపాధ్యక్షుడిగా రావెళ్ళ.వాసు,కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో మండలంలో ఎఐవైఎఫ్ యువజన సంఘంనీ బలోపేతం చేసేందుకు ఎన్నిక చేసిన ఎఐవైఎఫ్,సీపీఐ జిల్లా,మండల నాయకత్వానికి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా మహాసభలో నిరుద్యోగుల,యువత,ప్రజా సమస్యలపై 17 రకాల తీర్మానాలు చేసి ఆమోదించడం జరిగిందని, ఆ తీర్మానాల అమలుకు జిల్లా,మండల స్థాయిలో భవిష్యత్ బలమైన పోరాటాలను రూపొందిస్తామని వారు తెలిపారు.నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు,నిరుద్యోగులకు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిరుద్యోగ యువత సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలనీ వారు పిలుపునిచ్చారు.ఎఐవైఎఫ్ పోరాటాలతో పాటు డ్రగ్స్,గంజాయి,ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, పాన్ పరాక్,మద్యపానం వంటి చెడు వ్యసనాలకు వ్యతిరేకంగా పోరాడుతుందని, బ్లడ్ డొనోషన్ క్యాంపులు,ఆదర్శ వివాహాలు, పేద ప్రజలకు సహాయం చేయడం వంటి అనేక సేవ,సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాలలో యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయగలరని వారు కోరారు.

## ఖమ్మం ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా ప్రజలకు మరింత సులభతరమైన,సమర్ధవంతమైన ఆధార్ సేవలను అందించేందుకు స్థానిక మమత హాస్పిటల్ రోడ్,కవిరాజ్ నగర్ లో ఏర్పాటు చేసిన ఖమ్మం ఆధార్ సేవా కేంద్రం ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కొత్తగా ప్రారంభించిన ఖమ్మం ఆధార్ సేవా కేంద్రంలో ప్రజలకు సౌకర్యవంతమైన ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అన్ని వయస్సుల వారికి కొత్త ఆధార్ నమోదు, డెమోగ్రాఫిక్ అప్‌డేట్లు,బయోమెట్రిక్ అప్‌డేట్లు తదితర సేవలను యుఐడిఏ మార్గదర్శకాల ప్రకారం అందించనున్నారు. కొత్త ఆధార్ నమోదు పూర్తిగా ఉచితమని తెలిపారు. ప్రజలకు మరింత సౌకర్యం కల్పించే ఉద్దేశంతో ఈ కేంద్రంలో ఆదివారాల్లో కూడా ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. దీనివల్ల ఉద్యోగులు, విద్యార్థులు, వృద్ధులు, ఇతర ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో ఆధార్ సేవలను పొందేందుకు అవకాశం కలుగుతుందన్నారు.ఖమ్మం ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం జిల్లాలో ఆధార్ సేవల బలోపేతానికి, పౌర కేంద్రిత డిజిటల్ సేవల విస్తరణకు మరో ముఖ్యమైన ముందడుగని మంత్రి అన్నారు. ప్రజలకు అవసరమైన గుర్తింపు సేవలను మరింత అ ందుబాటులోకి, సమర్థవంతంగా,సౌకర్యవంతంగా అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు,ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్,యు ఐ డి ఏ ఐ హైదరాబాద్ డైరెక్టర్ కె.ఎం. భారతి, అసిస్టెంట్ మేనేజర్ పి. రత్నాకర్, బీఎల్ఎస్ ఆధార్ సేవా కేంద్రం ప్రతినిధులు రీజినల్ మేనేజర్ కె. శ్రీనివాస్ కుమార్, క్లస్టర్ మేనేజర్ దుగ్గి హరినాథ్, ఆపరేషన్స్ మేనేజర్ పి. సురేష్ కుమార్,ఇడిఎం దుర్గాప్రసాద్, అ ధికారులు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## స్వామి నారాయణ్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల





**రఘునాథపాలెం : ప్రజా జ్యోతి** గిరిజన ప్రాంతంలో విద్యా ప్రమాణాలను మరింత పెంచడంతో పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు చుట్టుపక్కల జిల్లాల విద్యార్థులకు సైతం నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను అందించే దిశగా రఘునాథపాలెం మండలం జింకలతండాలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్వామినారాయణ గురుకుల పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తో కలిసి బుధవారం భూమిపూజ, శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 13.10 ఎకరాల్లో స్వామి నారాయణ గురుకుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు కానున్న ఈ పాఠశాలలో 1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాబోధన అందించనున్నారన్నారు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో పాఠశాల భవనాలు,



విద్యార్థులకు అవసరమైన ఆధునిక సౌకర్యాలతో క్యాంపస్ రూపుదిద్దుకోనుందని తెలిపారు. విద్యతో పాటు మానవతా విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థ, నైతిక విలువలకు ప్రాధాన్యం ఇచ్చే విధంగా విద్యాబోధన సాగనుందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ విలువలను విద్యార్థుల్లో పెంపొందించేలా గురుకుల్ విద్యా విధానం ఉండనుందన్నారు. తెలంగాణలో స్వామినారాయణ గురుకుల్‌కు ఇది 5వ విద్యాసంస్థ అని మంత్రి అన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉండే సీట్లలో 10 శాతం సీట్లను ఎలాంటి ఫీజు లేకుండా నిరుపేద విద్యార్థులకు కేటాయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు అప్పగించారన్నారు. దీంతో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందే అవకాశం లభించనుందని తెలిపారు. గిరిజన ప్రాంతాలతో పాటు ఖమ్మం జిల్లా, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు నాణ్యమైన విద్యను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఈ విద్యాసంస్థ ఏర్పాటు జరుగుతోందని మంత్రి తెలిపారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, మానవతా విలువలను విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని,స్వామినారాయణ గురుకుల్ విద్యా విధానం ఈ లక్ష్యానికి అనుగుణంగా ఉంటుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, స్వామీ నారాయణ్ గురుకుల్ ప్రతినిధులు, ఎమ్మార్వో శ్వేత, మండల ఉన్నత అధికారులు, గ్రామ సర్పంచులు,స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**కులమతాలకు తావులేకుండా అర్హతే ప్రామాణికంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం**

**రూ.212.25 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు**

**కార్పొరేషన్ 1, 59వ డివిజన్ ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పేదల సంక్షేమంతో పాటు కార్పొరేషన్‌లో కలిసిన విలీన గ్రామాల సమగ్ర అభివృద్ధే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఒకట డివిజన్ కైకొండాయిగూడెం, 59వ డివిజన్ దానావాయిగూడెంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్‌తో కలిసి పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.బుధవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ కైకొండాయిగూడెంలో సుడా నిధులు రూ.100 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, అనంతరం 59వ డివిజన్‌లో సుడా నిధులు రూ.112.25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా మంత్రి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తయిందని, ఈ కాలంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని తెలిపారు. మిగిలిన రెండున్నర సంవత్సరాల్లో కూడా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి,పేదింటి గుమ్మానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను చేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.కైకొండాయిగూడెం 1వ డివిజన్‌లో ఈరోజు శంకుస్థాపన చేసిన రూ.కోటి పనులతో కలిపి ఇప్పటివరకు సుమారు రూ.12.83 కోట్ల విలువైన అభివృద్ధి పనులను మంజూరు చేసి, అనేక పనులను పూర్తి చేశామని మంత్రి తెలిపారు.ఖమ్మం కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత తక్కువ కాలంలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.1వ డివిజన్ పరిధి విస్తృతంగా ఉండటంతో ఇంకా అనేక ప్రాంతాల్లో అంతర్గత రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల అవసరం ఉందని తెలిపారు.డివిజన్‌లో మిగిలిన రోడ్ల అభివృద్ధికి అవసరమైన నిధులను దశలవారీగా కేటాయించి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మంత్రి వివరించారు. అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు డైట్ ఛార్జీలు పెంచడంతో పాటు, విద్యార్థినులకు ప్రత్యేకంగా ఆర్థిక సహాయం పెంచామని చెప్పారు. పేద పిల్లలు చదువులో ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లను, రెండో విడతలో మరో రెండున్నర లక్షల ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.అర్హతే ప్రామాణికంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని,కులం,మతం,రాజకీయాలకు ఎలాంటి తావు ఉండదని పేర్కొన్నారు. పేదల ఆత్మగౌరవంతో జీవించేందుకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి అన్నారు.ఇప్పటికే చేపట్టిన సీసీ రోడ్లు,అంతర్గత రోడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు, మిగిలిన ప్రాంతాల్లో అవసరమైన రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులను చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రజల మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా సీసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచంద్ర, ప్రజాప్రతినిధులుమున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జిలుగుమాడులో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**లబ్ధిదారులకు అందజేసిన కౌన్సిలర్లు యన్నం కోటేశ్వరరావు,దోర్నాల శిరీష-వెంకటరవి**



**మధిర ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కౌన్సిలర్లు యన్నం కోటేశ్వరరావు మరియు దోర్నాల శిరీష–వెంకటరవి హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గ్రామంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేసేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అందజేసినందుకు ప్రభుత్వానికి, కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఓ వెంకటరమణి రేషన్ డీలర్ పాశం విజయ కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరువీధుల వెంకటేశ్వరరావు డివిజన్ అధ్యక్షులు దోర్నాల నాగ మురళి కోరంపల్లి చంటి , మరియు మహిళలు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఆర్పీలు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులపై టీజీఎంసి దాడులు ఆపాలి

**ఆర్ఎంపీలను ఇబ్బంది పెట్టటం బాధాకరం.**

**ఆర్ఎంపీలు ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలి.**

**గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు.**



**కారేపల్లి, ఆగస్టు26, ప్రజా జ్యోతి:** మారుమూల గ్రామీణ ప్రాంతాలలో ప్రథమ చికిత్స అందిస్తూ ప్రజల మన్నలను పొందుతూ జీవనోపాధి సాగిస్తున్న గ్రామీణ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్(టీజీఎంసీ) దాడులు చేయడం తక్షణమే ఆపాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సింగరేణి మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మెడికల్ కౌన్సిల్(టీజీఎంసీ) అనుచిత దాడులతో గ్రామీణ వైద్యులను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. గ్రామంలో వైద్య నారాయణలు ఆర్ఎంపీలే అలాంటి వారిపై చర్యలు చాలా బాధాకరమని ఆయన వాపోయారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2009లో వైస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇచ్చి అర్హత సాధించిన ప్రతి ఒక్క గ్రామీణ వైద్యుడికి ధృవీకరణ సర్టిఫికెట్లు అందించాలని దాదాపు 20 వేల మందికి వెయ్యి గంటల శిక్షణ ఇచ్చిందని,మిగతా వారికి మధ్యలోనే శిక్షణ ఆగిపోయిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 65వేల మంది ధరఖాస్తులు చేసుకున్నారని వారిలో 55 వేల మందిని అర్హులుగా తేల్చారన్నారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణంతో దానికి నిధులు కేటాయింపు లేక ఆప్రక్రియ నిలిచిపోయింది.నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రక్రియను కొనసాగిస్తుందని ఆశించామన్నారు.గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గెలుపుకు ఆర్ఎంపీలు గ్రామీణ ప్రాంతాలలో కీలక పాత్ర పోషించారని గుర్తుకు చేశారు.గడిచిన మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ వైద్యుల పట్ల ఎటువంటి చిత్తశుద్ధి చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు టీజీఎంసీ గ్రామీణ వైద్యులపై దాడి చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవటం విచారకరమన్నారు. గ్రామీణ వైద్యులను గ్రామీణులే రక్షించుకుంటారన్నారని ధీమా వ్యక్తం చేశారు.గ్రామీణ వైద్యులు బతుకుదెరువు కోసం పోరాటాలు చేయాల్సిన పరిస్థితిని టీజీఎంసీ తీసుకువస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పంధించి గ్రామీణ వైద్యుల సేవలకు చట్టబద్ధత తీసుకురావాలని కోరారు. గ్రామీణ వైద్యులపై టిసిఎంసి దాడులు ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తరపున నిరసనకు సైతం వెనకాడబోమని హెచ్చరించారు.

### ఆర్ఎంపీలు పరిధి నుంచి వైద్యం చేయద్దు

ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని పరిధికి మించి వైద్యం చేసి ప్రజల్ని ఇబ్బంది పెట్టి మీరు ఇబ్బందులలో పడద్దని సూచించారు.ఈ సమావేశంలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి,ఉపాధ్యక్షుడు నారపోగు సుదర్శన్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసరి శ్రీనివాసరావు,దుస్సా మనోహర్,సింగరేణి మండల అధ్యక్ష,కార్యదర్శులు మండెపూడి వీరయ్య చౌదరి,కార్యదర్శి ఆకారపు రఘు,ఐ.వెంకటేశ్వర్లు, సున్నం రామారావు,బ్రహ్మం, సైదులు దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.